# వనపర్తి జేఎన్టీయూకు శంకుస్థాపన



కేపీహెచ్బీ కాలనీ, మనం న్యూస్ : వనపర్తి జిల్లాలో సాంకేతిక విద్యను విద్యార్థులకు మరింత చేరువ చేసే దిశగా జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యూసీఈడబ్ల్యూ) క్యాంపస్ నిర్మాణ పనులకు బుధవారం అంకురార్పణ జరిగింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపస్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ వకిటి శ్రీహరి, ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ జల్లేల చిన్నారెడ్డి, నాగర్కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, జేఎన్టీయూహెచ్ ఉపకులపతి డాక్టర్ టి. కిషన్కుమార్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు ఎన్. భీమ్యానాయక్, ఎ. యాదయ్యతో పాటు జేఎన్టీయూహెచ్ రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, చీఫ్ ఇంజనీర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాసులు, యూసీఈడబ్ల్యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్. రాజు, ఈఈ ఇన్చార్జ్ పి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో విద్యా వికాసం..
## జేఎన్టీయూహెచ్ క్యాంపస్‌కు శంకుస్థాపన

- హాజరైన మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి, వాకిటి శ్రీహరి
- ఉన్నత విద్యా ప్రమాణాలకు బాటలు: మంత్రి కోమటిరెడ్డి
- ఘనంగా జరిగిన శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, జనవరి 14:** జిల్లాలో సాంకేతిక విద్యను మరింత చేరువ చేసే దిశగా కీలక ముందడుగు పడింది. జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ వనపర్తి (యూసీఈడబ్ల్యూ) నూతన క్యాంపస్ నిర్మాణ పనులకు మంగళవారం అట్టహాసంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, వేదమంత్రోచ్ఛారణల నడుమ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యాపరంగా వనపర్తి జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ఈ క్యాంపస్ ఎంతగానో దోహదపడుతుందని వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వకిటి శ్రీహరి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా మండలి ఉపాధ్యక్షులు డాక్టర్ జల్లేల చిన్నారెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి (వీసీ) డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

**పాల్గొన్న అధికార యంత్రాంగం..**

కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. భీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎ. యాదయ్య పాల్గొన్నారు. యూనివర్సిటీ తరఫున రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వర రావు, చీఫ్ ఇంజనీర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాసులు, యూసీఈడబ్ల్యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్. రాజు, ఈఈ ఇన్‌చార్జ్ పి. చంద్రశేఖర్ తదితరులు అతిథులను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.